COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేదీ : 07.11.2015
విజయవాడ

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : పోలవరం ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితులకు భూమికి భూమి – పరిహారం చెల్లించాలని కోరుతూ...**

పోలవరం ప్రాజెక్టు పరిధిలోని అంగుళూరు (తూర్పుగోదావరిజిల్లా), దేవరగొంది, మామిడిగొంది, (పశ్చిమగోదావరిజిల్లా) గ్రామాల రైతులకు పునరావాసం క్రింద భూమికి భూమి ఇవ్వలేదు. పునరావాస చర్యలు చేపట్టకుండానే బలవంతంగా బుల్డోజర్లతో గ్రామాల్ని తొలగించారు. అదే రీతిగా చేగొండపల్లి (ప॥గో) గ్రామాన్ని ఈ నెల 5వ తేదీనుండి రెవెన్యూ యంత్రాంగం, పోలీసులు దౌర్జన్యంగా ఖాళీ చేయించడానికి పూనుకున్నారు. ఇది సరికాదు. పరిహారం చెల్లించకుండానే గ్రామాల్ని ఖాళీ చేయించడాన్ని ప్రభుత్వ దౌర్జన్య చర్యగా భావించాల్సి వుంటుంది. ఈ దౌర్జన్యాన్ని వెంటనే ఆపాలని కోరుతున్నాము. 2006-07సంవత్సరాలనుండి భూమికి భూమి, పునరావాసం కలిగిస్తామని హామీ ఇస్తూ వస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయడమే కాక బలప్రయోగంతో రైతుల్ని గెంటివేయడాన్ని యావత్ ప్రజానీకం నిరసిస్తోంది.

పట్టిసీమలో ఎకరాకు రూ.30లక్షలు చెల్లించి వేగంగా భూములు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం అందుకు భిన్నంగా పోలవరంలో ఆలస్యం చేయడం క్షంతవ్యం కాదు. భూములే జీవనాధారంగా వున్న గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు ప్రభుత్వ చర్యతో వీధినబడ్డారు. ఆరున్నర ఎకరాల లోపు వున్న రైతులకు భూమికి భూమి ఇస్తామని నాడు ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఒక్క గ్రామం అంటే ఒక్క గ్రామంలో కూడా ఇది అమలు కాలేదు. కానీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సాగిస్తున్నారు. ముందు పరిహారం చెల్లించి (భూములకు భూములిచ్చి) ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. అలా కాని ఎడల లక్షలాది మంది నిర్వాసితుల్లో తీవ్ర అలజడి చెలరేగుతుందని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను.

పరిహారం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగింది. 7,8 సంవత్సరాలు గడిచిపోయాయి. అందువల్ల 2013 చట్టం ప్రకారం కొత్త పునరావాస ప్యాకేజీ ప్రకటించాలని కోరుతున్నాను. పట్టిసీమ ప్యాకేజీ కావాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. వెంటనే ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి